క్లుప్తంగా

పంటలకు నీరందించాలి



నిరసన తెలుపుతున్న రైతులు

పాలకుర్తి: ఎస్సారెస్పీ కాలువ ద్వారా సాగు నీరు అందించాలని పాలకుర్తి రైతులు డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామ రైతులు కాలువకు గండి పడిన చోట నిలబడి తమ నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని బసంత్‌నగర్, పాలకుర్తి, ఈసాలతక్కళ్లపల్లి గ్రామాల రైతులకు ఎస్సారెస్పీ డి–83 ఉపకాలువ అయిన 1ఎల్ కాలువ ద్వారా సాగునీరు సరఫరా అవుతోంది. అయితే బసంత్‌నగర్ రాంమందిర్ వెనకాల కాలువకు గుర్తు తెలియని వ్యక్తులు గండి కొట్టడంతో ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదు. దీంతో పంటలు ఎండిపోతున్నాయి. కాలువ గండి పూడ్చాలని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదంటూ పలువురు రైతులు నిరసన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు దుర్గం జగన్, మాదాసు సతీశ్, దారవేని శ్రీనివాస్, పత్తి స్వామి, మాదాసు శ్రీనివాస్, లక్కాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న పట్నాలు



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురం గ్రామంలోని పుట్ట నాగమల్లేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మల్లన్న పట్నాలు ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున స్వామి కల్యాణ అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తా



సన్మానిస్తున్న సంఘం సభ్యులు

పెద్దపల్లిరూరల్: జిల్లాలో మత్స్యకారులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య అన్నారు. పెద్దపల్లిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముదిరాజ్, మత్స్యకార సంఘాల నాయకులు, సభ్యులు ఆయనను సత్కరించారు. కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు నర్సింగం ఉన్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ చంద్రమౌళి, నాయకులు

ముత్తారం: మండలంలోని లక్కారం శ్రీకోదండ రామాలయంలో 5న జరిగే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి కోరారు. ఆదివారం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను స్థానికులతో కలిసి ఆవిష్కరించారు. ఆలయం అర్చకుడు శ్రీనివాసచారి, మాజీ సర్పంచ్ పంజాల కుమారస్వామి, నాయకులు చిలువేరు సది, కనవేన కుమార్, బత్తిని ధనంజయ్, రామగిరి రాజాబాబు, పంజాల నరేశ్, కాసిపేట కుమార్, లింగయ్య, గుజ్జుల రాజిరెడ్డి, మోహన్, రాజయ్య పాల్గొన్నారు.

గీత కార్మికుడిని ఆదుకోవాలి

ఎలిగేడు: మండలంలోని సుల్తాపూర్ గ్రామానికి చెందిన పల్లె లచ్చయ్య(55)అనే గీత కార్మికుడు మార్చి 28న గురువారం కల్లుగీసే క్రమంలో తాటిచెట్టుపై నుంచి జారి పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా తల లోపలి భాగంలో బలమైన గాయం కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె వీరస్వామిగౌడ్, మాజీ సర్పంచ్ కొండ తిరుపతిగౌడ్ కోరారు.

కనుల పండువగా పోచమ్మ బోనాలు



కమాన్‌పూర్‌లో బోనాలతో మహిళలు



రామగుండం: బోనాలతో మహిళలు



జూలపల్లి: కాచాపూర్‌లో..



పాలకుర్తి: పుట్నూర్‌లో పోచమ్మ బోనాలు



ఎలిగేడు మండలం ముప్పిరితోటలో..



జ్యోతినగర్: పోచమ్మ బోనాలతో భక్తులు

జూలపల్లి: మండలంలోని కాచాపూర్‌లో గీతకార్మికుల కుల దైవం శ్రీరేణుకాఎల్లమ్మ పట్నాలు, బోనాలలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాలు కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతకార్మికుల కుటుంబాల సభ్యులు పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. సంఘం సభ్యులు అధ్యక్షుడు మోటపోతుల రాజేశం, నారగోని, శంకరయ్య, అంజయ్య, హరికృష్ణ, రామస్వామి, ఆకుల లక్ష్మన్, తిరుమల్, బాలసాని రాజయ్య, రవి, బాలరాజు, శంకరయ్య పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకాఎల్లమ్మ కొలుపు ఉత్సవాలలో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు.

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. కొలిపాక గట్టయ్య, పొన్నం స్వామి, సిద్దరాజు, చొప్పరి లచ్చయ్య, పున్నం సాగర్, రాంబాబు, నర్సయ్య పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోటలో ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి పట్నాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. గ్రామంలోని ముదిరాజ్ కుటుంబాల నుంచి ఇంటికో బోనం చొప్పున మహిళలు బోనాలతో పోచమ్మ ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించారు.

సుల్తానాబాద్: పట్టణంలోని పోచమ్మ వద్ద బోనాలు సమర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆమెను సన్మానించారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి అనుబంధ గ్రామమైన ఐవోసీ ఇందిరమ్మ కాలనీలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. సిద్ద లింగయ్య, చౌదరి, రవిగౌడ్ ఉన్నారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ మేడిపల్లిలో కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్–శారద ఆధ్వర్యంలో రెండు రోజులుగా బొడ్రాయి, భూలక్ష్మి, మాలక్ష్మి దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మేడిపల్లిలోని మహిళలు పోచమ్మ బోనాలతో మొక్కులు చెల్లించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1993–94లో పదో తరగతి చదివిన స్నేహితులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు సరస్వతి, గడ్డం దశరథరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పోచమ్మ బోనాల్లో ఎమ్మెల్యే



పోచమ్మ బోనాల్లో ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని మంచిరామి గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. అలాగే పోతురాజు విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహించగా ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు



హోమంలో పాల్గొన్న భక్తులు

ఎలిగేడు: మండలంలోని లాలపల్లి శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ఉదయం శాంతిపాఠం, గణపతిపూజ, స్వస్తివచనం, దీక్షాధారణ, అఖండ దీపస్థాన, యాగశాల ప్రవేశం, సర్వతోభద్ర యోగిని నవగ్రహ క్షేత్రపాలక్, మంటపారాధన, ప్రధాన కలశస్థాపన, మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అగ్నిప్రతిష్ఠ, పంచసూక్తి, రుద్రహోమం, స్థాపిత దేవతా హోమాలు, జలాధివాసం, ధ్యాన, ఫల, పుష్పాదివాసములు తీర్థప్రసాద వితరణ వంటి ప్రత్యేక పూజాలను కనుల పండువగా నిర్వహించారు. సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ కొప్పిర రాజేశ్వర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మామిడి డిల్లేశ్వర్‌రెడ్డి, కోశాధికారి చిగుర్ల రాములు, మాజీ చైర్మన్ గుర్రం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వ, కార్యవర్గసభ్యులు తీపిరెడ్డి మల్లారెడ్డి, కోమటిరెడ్డి హనుమంతరెడ్డి, తీపిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఏలేటి మల్లారెడ్డి పాల్గొన్నారు.

తుమ్మ రాజ్‌కుమార్‌కు ఉగాది పురస్కారం



సుల్తానాబాద్: పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన తుమ్మ రాజ్‌కుమార్ ఉగాది పురస్కారం అందుకున్నారు. ఆదివారం వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో వేములవాడ చారిటబుల్ ట్రస్ట్, లంబోదర కల్చర్ అకాడమీ ఆధ్వర్యంలో నంది అవార్డులు ప్రదానం చేశారు. ప్రముఖ గాయకుడు ఘంటసాల మనుమడు పవన్ ఘంటసాల చేతుల మీదుగా అవార్డు అందజేశారు.

నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం



అభినందన పత్రం అందజేస్తున్న ప్రతినిధులు

కోల్‌సిటీ: నేత్రదానం చేసిన టీఆర్ మంజుల స్ఫూర్తిగా నిలిచారని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, రాష్ట్ర మీడియా కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి, ప్రతినిధి పంజాల రఘుపతిగౌడ్ కొనియాడారు. గోదావరిఖని శివనగర్‌కు చెందిన మంజుల ఇటీవల మృతి చెందింది. మంజుల నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రం అందజేశారు. మాజీ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి, సాంబమూర్తి పాల్గొన్నారు.

నేత్రదానం

కోల్‌సిటీ: గోదావరిఖని తిరుమల నగర్‌కు చెందిన అర్ల రాజం(67) అనే సింగరేణి మాజీ కార్మికుడు శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. రాజం నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కాంగ్రెస్ పార్టీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు గట్ల రమేశ్ మృతుని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా స్పందించి నేత్రదానానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి రాజమౌళి ఆధ్వర్యంలో టెక్నీషియన్ ఆరిఫ్ ద్వారా మృతుని నేత్రాలను సేకరించి, హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంకుకు తరలించారు.

కేటీఆర్‌ను కలిసిన కన్నూరి



కేటీఆర్‌తో సతీశ్‌కుమార్

రామగుండం: రాజకీయ వ్యభిచారులకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కష్టకాలంలో తాము 'మీవెంటే ఉంటామని, పార్టీని వీడేది లేదు' అని పేర్కొంటూ పలు విషయాల గురించి మాట్లాడినట్లు కార్పొరేటర్ తెలిపారు.

రామగుండం ఏరియా టెన్నిస్ కోర్టుల సందర్శన



అశోక్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండంలోని టెన్నిస్ కోర్టులను ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ శనివారం రాత్రి సందర్శించారు. గోదావరిఖనిలోని ఆర్‌సీవోఏ క్లబ్, ఇల్లెందు క్లబ్, 8వ కాలనీలోని సీఈఆర్ క్లబ్‌లలో ఉన్న ప్లే కోర్టులను, పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో ఉన్న హార్డ్ కోర్టులను పరిశీలించారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పింగిళి కృష్ణారెడ్డి, పెరుమాండ్ల శ్రీనివాస్, వెంకట చంద్రశేఖర్‌రెడ్డి, బెక్కం రవి, మేరుగ శేఖర్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్ పాల్గొన్నారు.

బీజేపీ పట్టణాధ్యక్షుడి రాజీనామా

మంథని: బీజేపీ మంథని పట్టణ అధ్యక్షుడిగా బూడిద తిరుపతి ఆదివారం తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డికి పంపిన లేఖలో పేర్కొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించడం బాధేసిందని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్



ధర్మారం: మండల కేంద్రంలోని మసీదులో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ హుస్సేన్, ఎండీ బాబా, ఎండీ హఫీజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గందం మహిపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం, మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశంగౌడ్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య రూప్లానాయక్, బ్లాక్ 2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు దేవి జనార్దన్, చింతల జగన్మోహన్‌రెడ్డి, ఒడ్నాల శంకరయ్య, రాజుగౌడ్, బద్దం గంగారెడ్డి, మణిశర్మ పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందించాలి



రాస్తారోకో చేస్తున్న రైతులు

ధర్మారం: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలని డిమాండ్ చేస్తూ ధర్మారం మండలం మల్లాపూర్ శివారు వద్ద ఉన్న డి–83 మెయిన్ కెనాల్ బ్రిడ్జిపై ఆదివారం ఎండపల్లి మండల రైతులు రాస్తారోకో చేశారు. మండలంలోని మల్లాపూర్ గ్రామ శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డి–83 మెయిన్ కాలువకు ఉన్న ఉప కాలువ డి–83బి కాలువ ద్వారా ధర్మారం, ఎండపల్లి, వెల్గటూర్ మండలాల రైతులకు సాగునీరు సరఫరా అవుతుంది. ఈ కాలువకు తక్కువ మోతాదులో నీటి సరఫరా విడుదల చేస్తుండటంతో ఎండపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన రైతులు డి–83బి కాలువ షటర్లు పైకి ఎత్తేందుకు షటర్ వద్దకు తరలిరాగా అధికారులు అనుమతివ్వలేదు. దీంతో రైతులు సమీపంలోని రాష్ట్ర రహదారి డి–83బి బ్రిడ్జిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. స్థానిక ఎస్సై అశ్విని రైతులతో మాట్లాడి రాస్తారోకో విరమింపచేసే ప్రయత్నం చేసినా రైతులు వినలేదు. ఎస్సై శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డీఈ, ఈఈతో ఫోన్‌లో మాట్లాడగా మరో రెండురోజులు అదనంగా నీటి విడుదల చేస్తామని హామీ ఇవ్వటంతో రాస్తారోకో విరమించారు.

ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



మాట్లాడుతున్న రాజయ్య

రామగుండం: కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోడిపుంజుల రాజయ్య పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్గాం మండలం పెద్దంపేటలోని భగత్‌సింగ్ భవన్‌లో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈడీ పేరుతో ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఉపా చట్టం కింద ప్రొఫెసర్ సాయిబాబా, వరవరరావు లాంటి ప్రజా ఉద్యమనాయకులను అకారణంగా నిర్బంధం పాలు చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించాలని, బీజేపీ అధికారంలోకి వస్తే దేశం అంధకారంలోకి చేరుతుందని విమర్శించారు. సదస్సులో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కాసిపేట ధర్మేందర్, నాయకులు ఆరుముళ్ల తిరుపతి, ఐ.కృష్ణ, నరేశ్, చిలుక శంకర్, బి.అశోక్, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి, కొల్లూరి మల్లేశ్, మేర్గు చంద్రయ్య, పైడిపల్లి రమేశ్, తిరుపతి, ఆనంద్, బాలకృష్ణ, కోడిపుంజుల భూమేశ్, కాదాసి లింగమూర్తి, అరుణోదయ కళాకారులు పాల్గొన్నారు.

కార్మిక పాలసీ ప్రకటించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు ఆరోపించారు. పెద్దపల్లిలో పార్టీ కార్యాలయంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన బహిరంగలేఖ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పలు రాష్ట్రాల్లోని పరిశ్రమ సంస్థల ప్రతినిధులతో చర్చించి పారిశ్రామిక పాలసీ ప్రకటించిందన్నారు. కార్మికుల స్థితిగతులు, సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తారో స్పష్టత ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలోని కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించి కార్మిక పాలసీని ప్రకటించాలన్నారు. నాయకులు వెంకటస్వామి, సురేశ్, ముస్తఫా, సాగర్, నరేశ్, అశోక్, శ్రీనివాస్ ఉన్నారు.

వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవాలు



ఆలయంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మొట్లపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఆదివారం మూడోరోజు కొనసాగాయి. హోమాలు, కుంకుమ పూజలు చేశారు. గణపతి, సుబ్రమణ్యేశ్వరస్వామి, సీతారామచంద్ర స్వామి, లక్ష్మీనాగేంద్ర స్వామి, నవగ్రహ, పార్వతిపరమేశ్వరుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. అర్చకులు నిట్టూరి సతీశ్‌శర్మ, వేదపండితులు, ఎంపీటీసీ కౌసల్య, మాజీ సర్పంచులు మనోహర్‌రావు, శ్యాం, మల్లమ్మ, స్వరూప, నాయకులు మోహన్‌రెడ్డి, మేకల మల్లేశ్, ప్రభాకర్‌రెడ్డి, రాజయ్య, రవీందర్, భాస్కర్, గాజర్ల వెంకట్రాజం, వెంకటేశ్, రాకేశ్, హరీశ్, గణేశ్, శివ, రాజు, అరవింద్, సమ్మయ్య, నరేశ్ పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ డే



ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

మంథని: ఏసు క్రీస్తును సిలువ వేసిన మూడో రోజు సమాధి నుంచి లేవడం చారిత్రాత్మక ఘట్టమని పాస్టర్ పెంద్రు ప్రసన్నకుమార్ అన్నారు. ఆదివారం మంథనిలోని సియోను ప్రార్థనా మందిరంలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, దూడ మహేశ్, ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా జనరల్ సెక్రటరీ అంకరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాలపై దళిత సంఘాల తీర్మానం



సమావేశంలో దళిత సంఘాల నాయకులు

గోదావరిఖనిటౌన్: మహనీయులైన బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిరావుపూలే, బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు చైర్మన్‌గా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను, కన్వీనర్‌గా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్‌కుమార్‌ను నియమించుకోవాలని ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో తీర్మానించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, నాయకులు పులి మోహన్, మైస రాజేశ్, కాంపెల్లి సతీశ్, పెద్దెల్లి ప్రకాశ్, అడకాపురం చంద్రమౌళి, పోగుల రంగయ్య, దుబాసి బొందయ్య, కనుకుంట్ల సమ్మయ్య, తాజొద్దీన్ బాబా, పంజా అశోక్, కొండ్ర వెంకటేశ్, పెరుక రవి, ఎం.దేవిప్రసాద్, రాసపల్లి రవికుమార్, చిలుక ప్రసాద్, మేకల తిరుమల, రామస్వామి, శ్రావణి, రజిత, నగేష్, శ్రీకాంత్, లింగయ్య, సురేశ్ పాల్గొన్నారు.